కథ

కు( )డూ, అందగాడూ, మనస్తత్వ శాస్త్రంలో పో స్టు గ్రాడ్యుయేషన్ చేసి అదే శాస్త్రంలో అధ్యాపకుడుగా పని స్తున్న 'అన్వేషి'తో తనకు సంబంధం ఖాయమయిందని తెలుసు కుని కొంత మానసిక ఆందోళనకి లోన యింది స్వప్న.

# మనస్సౌరభం

'ఇతనెలా వుంటాడో! చూడ్డానికి దం గానే వున్నా ఇతడి ఆలోచనలు ఎలా వో! తమ యిద్దరికి పెళ్ళయితే సంసారం పరి షత్ అయిపోదుకదా!

ఇలాంటి ఆలోచనల్లో స్వప్న వు గానే రోజులు దొర్లిపోయాయి. పెళ్ళిరో వచ్చే సింది.

పెళ్ళి జరుగుతున్నంత సేపూ, పురో తుడు చదువుతున్న ప్రతి మంత్రానికీ అర్థాన్ని అడిగి తెలుసుకున్నాడు పెళ్ళికొడుకు అన్వేషి. కొంతసేపు మొహమాటపడి వివరించిన పురోహితుడు, సహనం చచ్చి పోయి ఎదురుతిరిగాడు.

''ఇదిగో చూడండి బాబూ, ముం పెళ్ళి తంతు పూర్తి కానియ్యండి. ఈ విధం శంక రుడూ, మండన మిశ్రులవారూ చ ంచిన ట్లుగా మనం యీ పెళ్ళి మంత్రాల్ని స్తూ పోతే పెళ్ళి తెల్లారేలోగా అవదు సరికదా మరో మూడు రోజులు పడుతుంది. పెళ్ళి చే స్తాను అని ఒప్పుకున్నానుగాని, ఇలాగ రోజుల రబడి వ్యాఖ్యానాలకి ఒప్పుకోలేదు. మీకిష్ట ంటే సవ్యంగా పెళ్ళి జరిపించుకోండి. నా తాంబూలం నాకిచ్చేయండి, నేను పోతా ''

అందరూ తనవైపు చూస్తున్న చ పులకి యిబ్బందిగా అన్పించి అసంతృప్తిగానే గిలిన తంతునంతా మౌనవ్రతం పట్టిన వాడిలా రగని చ్చాడు అన్వేషి. అంతసేపూ ఉగ్గబట్టి కు న్న స్వప్న ఒక నిట్టూర్పు విడిచింది.

పెళ్ళి అయిపోయింది.

★★★

పెళ్ళిలో అంత చాదస్తాన్ని చూ ంచిన అన్వేషి, జీవితంలో మాత్రం ఆధునిక వాళ్ళే ప్రదర్శించాడు. కొత్తలో అతనిలోని యీ వైరుధ్యం మింగుడుపడకపోయినా అతని స్వభావం బాగానే వుండడంతో సంతోషి ంచింది స్వప్న.

అతడు రోజూ యూనివర్శిటీ ంచి సాయంత్రం ఆరు గంటలకి వస్తాడు. ధార ణంగా మనోవిశ్లేషణకి సంబంధించిన టలే వాళ్ల సంభాషణల్లో చోటు చేసుకుంటూ వుంటాయి.

ఓరోజు స్వప్న-

''మీ యూనివర్శిటీ చూడాలని వుంది. చూపించరూ!'' అందంగా అర్థించింది.

''తప్పకుండా! నువ్వు చూడాలనాలే కానీ, ఓరోజంతా సెలవుపెట్టి మరీ చూపిస్తాను'' ఎంతో గర్వంగా చెప్పాడు అన్వేషి.

అన్నట్టుగానే ఓరోజు చెప్పాడు-

''ఇవాళ మనం మా యూనివర్శిటీ చూస్తున్నాం. రెడీ అయిపో''

క్షణాల్లో రెడీ అయిపోయింది స్వప్న.

యూనివర్శిటీ క్యాంపస్‌లో వాళ్ళ స్కూటర్ ఆగింది.

పెద్ద పెద్ద కట్టడాలూ, విశాలమయిన క్లాసు రూములూ, పొడుగాటి కారిడార్లూ, ఎటు చూసినా పచ్చటి చెట్లూ, చక్కటి పచ్చిక- అంతా పచ్చదనం పునాదుల మీద కట్టిన కాంక్రీటు ప్రపంచంలా వుంది. రెండు డిపార్టుమెంట్లు చూశాక ఖాళీగా ఉన్న ఓ లెక్చర్ హాల్లోకి నడిచారు యిద్దరూ. దాని పైకప్పు ఎంతో ఎత్తుగా వుంది. ధారాళంగా గాలీ వెల్తురూ ప్రసరిస్తున్నాయి. స్వప్నకి అనుమానం వచ్చింది-

''ఏమండీ! పాఠం చెప్పుకోడానికి ఇంతింత పెద్ద గదులు వుండాలా?''

''మంచి ప్రశ్న వేశావు! సైకాలజీ ప్రొఫెసర్ భార్య అడగాల్సిన ప్రశ్న యిది. చెప్తాను విను. మనిషి మనసు కూడా ఓ గదిలాంటిదే. అన్నివైపులా తలుపులు మూసి వున్న గది ఎలా ముక్కవాసన వేసి అంధకార బంధురంగా వుంటుందో, ఏ కొత్త ఆలోచనల్నీ, కలల్నీ రానివ్వక, కవాటాలు మూసుకుని వున్న మనిషి మనసు కూడా అలాగే సంకుచితమై భయంకరంగా తయారవుతుంది. అసలు చాలామంది నేరస్థులు జీవితం ప్రథమ భాగంలో పేదరికం వల్ల, లేదా ఇతర కారణాల వల్ల చిన్న చిన్న కొట్టు గదుల్లాంటి గదుల్లో తమ బాల్యాన్నీ, యవ్వనాన్నీ గడిపిన వాళ్ళే. అలాకాక, వాళ్ళేగానీ చక్కటి గాలీ, వెల్తురూ వచ్చే విశాలమయిన యిళ్ళల్లో పెరిగి వుంటే యీనాడు ఇంతమంది క్రిమినల్స్ వుండి వుండే వాళ్ళు కారు. అలాగే చదువుకునే విద్యార్థులు కూడా! విశాలమయిన గదుల్లోంచి విశాలమయిన భావాలూ, విశాలమయిన ఆశయాలూ ఉన్న పౌరులు తయారవుతారన్న ఒకానొక మౌలికమైన ఉద్దేశ్యంతో యూనివర్శిటీల్లో గదులు ఇంత విశాలంగా కడతారు'' అలవాటుగా చిన్నసైజు లెక్చర్ యిచ్చాడు అన్వేషి. వింటున్న స్వప్నకి తను చాలాసార్లు టీవీల్లో చూసిన యూనివర్శిటీల మీద అల్లిన కథలు జ్ఞాపకం వచ్చాయి. పేపర్లలో తరచూ చూస్తున్న ర్యాగింగ్‌ల గురించిన వార్తలకీ, విద్యార్థుల స్ట్రయికులకీ, రిజిస్ట్రార్‌లనీ, వైస్ ఛాన్స్‌లర్లనీ చేసే ధర్నాలకీ, అమ్మాయిల జీవితాల్తో ఆటలాడుకునే మగ పశువుల అమానుషత్వానికీ-ప్రస్తుతం భర్త చెబుతున్న సిద్ధాంతానికీ ఎక్కడా పొంతన కనిపించలేదు స్వప్నకి. మౌనంగా భర్తని అనుసరించింది.

'ఇదంతా కాదు. అవకాశమూ, అవసరమూ మనిషిని మంచిగానూ వుంచవచ్చు, చెడ్డవాడిగానూ మార్చవచ్చు' తను చూసిన జీవితంలో తనకు అర్థమయిన మనిషి మనస్తత్వం యిది- అనుకుంది స్వప్న.

సాయంత్రం వరకూ రకరకాల డిపార్టుమెంట్లు చూపించి క్యాంపస్‌లోనే ఉన్న క్యాంటిన్‌లో యిద్దరికీ టిఫిన్ చెప్పాడు అన్వేషి. తింటూ కబుర్లు చెప్పుకున్నారు.

''అయితే మంచి కుటుంబాల్లోంచీ, మంచి పరిస్థితుల్లోంచీ వచ్చేవాళ్ళు నేరస్థులు కారు అంటారు. అవునా?'' అడిగింది స్వప్న.

''అహహ. కారు అని కాదు. కాకపోవడానికి అవకాశాలు ఎక్కువ'' వివరణ యిస్తున్నట్లు అన్నాడు అన్వేషి.

''సరే, తిరిగి తిరిగి కాళ్ళు నొప్పులు పుడుతున్నాయి. ఇక యింటికి వెళ్దామా?''

''అప్పుడేనా? ఇంకా నాలుగు డిపార్టుమెంట్లున్నాయి, చూడవా?''

''అబ్బ! మరోసారి చూస్తాను. ఇవ్వాల్టికి వెళ్ళిపోదాం. నీరసంగా వుంది. ఇంటికి వెళ్ళి కాస్సేపు రెస్టు తీసుకుంటేగానీ, సాయంత్రానికి మనిషిని కాలేను. ప్లీజ్!'' అభ్యర్థనగా అంది స్వప్న.

''ఓకే! అలాగే'' స్కూటర్ స్టార్ట్ చేశాడు. చాలాసేపట్నుంచి తిరిగి తిరిగి వున్న స్వప్నకి


స్కూటర్ మీద కూర్చున్నాక ప్రాణం ప ుగా
అన్పించి నిద్రవస్తున్నట్టు అన్పించి అన్వే ిపు
మీద తల వాల్చింది. తన నడుము చుట పెన
వేసి వున్న ఆమె చెయ్యి వదులుగా జారి తూ
వుంటే కంగారుగా అడిగాడు అన్వేషి-

''స్వప్నా! నిద్రపోవడం లేదుకదా?''

''ఊ! ఉహూ''

''నో. నో. తెలివి తెచ్చుకో. ఇంక త? మరో పావుగంటలో యింటికి వె పోతాం. లే లే!''

ఒక్కసారిగా తల విదిలించి తెలివి తెచ్చుకుంది స్వప్న. ఇంతలో వాళ్ళ స్కూటర్ విచిత్రంగా ఊగడం మొదలుపెట్టింది. స్లో చేసి, రోడ్డు పక్కగా ఆపాడు



అన్వేషి. దిగిచూస్తే వెనకాల టైరు గాలిపో ు చప్పబడిపోయి వుంది. వాళ్ళు ఆగిన ప్ర ం నగరంలోకెల్లా ఖరీదైన కమర్షియల్ కాం ్స్ ఇంకా ఆఫీస్ బిల్డింగ్స్ వుండే ప్రదేశం. ఐ ్లో టైరు పంక్చర్‌కి కావల్సిన చికిత్స చేసే మె ని క్‌లు లేరు. అన్వేషి అన్నాడు-

''చూడు స్వప్నా! ఓ వంద గజాల అవతల వరసగా ఏళ్ళై! మెకానిక్‌లూ, వాళ్ళ షెడ్లూ వుంటాయి. రోజూ చూస్తుంటాను కదా. అక్కడ వాళ్ళంతా రిఫ్‌రాఫ్! అయినా నాకెలాగూ తప్పదు. నీకెందుకొచ్చిన గొడవ? నువ్విక్కడే వెయిట్ చెయ్యి. నేను వెళ్ళి టైరు బాగు చేయించుకుని వచ్చేస్తాను. ఇది కాస్త డీసెంట్ లొకాలిటీ''

''త్వరగా రండి''

అన్వేషి స్కూటర్‌ని కష్టపడి తోసుకుంటూ ముందుకి వెళ్ళాడు. స్వప్న ఆ ఖరీదైన కాంప్లెక్స్ భవనం నీడలోకి నడిచింది, 'బహుశా ఓ అరగంట వెయిటింగ్ తప్పదు' అనుకుంటూ.

రోడ్డుమీద వాహనాలు అట్నుంచి ఇటూ, ఇట్నుంచి అటూ వందల కొద్దీ వెళ్ళిపోతున్నాయి. 'ఇంత మందికి ఇన్ని పనులేమిటో! క్షణం తీరిక లేకుండా అలా వెళ్ళిపోతూనే వుంటారు' అనుకుంది స్వప్న.

''ఎక్స్‌క్యూజ్‌మీ!''

మాటల్ని పాలిష్ చేస్తే ఎంతమెరుపు, మైమరపు వస్తుందో ఆ గొంతు వింటే అర్థమవుతుంది. ఆ గొంతు సొంతదారు అందంగా పొడుగ్గా వున్నాడు. చక్కగా టక్ చేసుకుని, టై కట్టుకుని వున్నాడు.

''ఎస్!'' ఆశ్చర్యంగా అంది స్వప్న.

''కెన్ ఐ గివ్ యూ కంపెనీ?'' అర్థవంతంగా చూస్తూ ఎంతో ప్రొఫెషనల్‌గా అడిగాడు. అప్రతిభురాలైంది స్వప్న. నోట్లోంచి ఎలా వచ్చిందో మాట-

''నో, థాంక్స్!''

''ఇట్సాల్ రైట్'' అతడు ఆమెని దాటి ముందుకు పోయి తన హీరోహోండా స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు. ఆపాదమస్తకం వణికిపోయింది స్వప్న. అప్రయత్నంగా అన్వేషి వెళ్ళిన వైపు ఆశగా చూసింది. ఇంకా అతడు వెనక్కి వస్తున్న జాడలేదు. మనసును కూడదీసుకుని, తనలోని భయాన్ని బయటికి తెలియనివ్వకుండా బిగుసుకుని నిల్చుంది. ఆమె ప్రమేయం లేకుండా కుడిచెయ్యి ఎప్పుడు ఆమె పైటని భుజం చుట్టూ కప్పిందో ఆమెకి తెలియలేదు. ఊపిరి మళ్ళీ సాధారణ స్థాయికి వచ్చేసరికి ఎదురుగా ఓ మారుతీ కారు.


''మేడమ్! షల్ ఐ డ్రాప్ యూ ఎట్ యువర్ ప్లేస్?'' కార్లోంచే అడుగుతున్నాడు ఇంకోడు. చూడ్డానికి గొప్ప మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లా వున్నాడు. ఆమె అతణ్ణి విననట్టు విసురుగా ముఖం పక్కకి తిప్పుకుంది.

సన్నగా విజిల్ వేసుకుంటూ కారు పోనిచ్చాడు వాడు.

చుట్టూ చూసింది స్వప్న. అందరూ ఎవరి

నడిమింటి జగ్గారావు

ధ్యాసలో వాళ్ళున్నారు. హడావిడిగా బిల్డింగ్‌లోంచి బయటకు వచ్చిన అరిస్టోక్రటిక్ అమ్మాయిలు తమ తమ బాయ్‌ఫ్రెండ్స్ వెహికల్స్ మీద కూర్చుని ఝూమ్మని వెళ్ళిపోతున్నారు. నడుముకి పేజర్లు తగిలించుకున్న నలుగురు కుర్రాళ్ళు ఒకళ్ళనొకళ్ళు చరుచుకుంటూ స్వప్నవైపు చూస్తూ నవ్వుకుంటున్నారు. స్వప్న పక్కనే నిల్చున్న ఓ నడివయసు ఆడమనిషి బ్యాగులోంచి లిప్‌స్టిక్ తీసి పెదిమలకి పూసుకుంటోంది.




స్వప్న భయపడిపోయింది. 'ఇదే ...టి?' ఇక్కడంతా డీసెంట్ మనుషులు వు...టారని చెప్పాడే అన్వేషి! ఇక్కడ కూడా ఒంటి... ఆడదాన్ని చూస్తే మగవాళ్ళ ప్రవర్తన ఇంత ...చంగా వుంటుందా? వీళ్ళంతా మంచి కు...టుంబాల్లోంచి, ఖరీదైన బాల్య యవ్వనాల్లోంచి ...సగటు మనిషి కొనలేని చదువులు చదువుకు... వచ్చిన వాళ్ళేనే! ఇంత మంచి ఉద్యోగాలు ...సుకుంటూన్న వీళ్ళ ప్రవర్తన కూడా ఇంత లే...అసహ్యంగా, పశుప్రాయంగా ఉందేమిటి? అన్వేషి చెప్పిన మానసిక విశ్లేషణ, మనుష్యుల ప్రవర్తన గురించిన సిద్ధాంతం ఎంతవరకూ ...బు? అయినా ఇప్పుడు మానవ నైజాన్ని ...షిస్తూ పోయే సమయం కాదు. మంచో చెడో ...యన దగ్గరికి వెళ్తే సరి. అన్వేషి మాటల్లో ఆ...క్కడ మనుషులూ, రఫ్‌రాఫ్గా వుంటే వు...టారు. ఆయనే పక్కనుంటే తనకు భయమెం...కు?'-

ఇలా ఆలోచించి స్వప్న చరచరా అ...గులు వేసుకుంటూ మెకానిక్ షాపుల ...గ్గరికి వచ్చింది. ఓ షాపుముందు అన్వేషి నుం...ని రిపెయిర్ చేయిస్తున్నాడు. యధాలాపం... స్వప్నని చూసి అప్రయత్నంగా చేతిలో సిగరెట్ పారేశాడు. అతడు సిగరెట్ కాల్చడం అంతకు ముందెన్నడూ చూడని స్వప్న అప్పుడు చూసి కూడా గ్రహించలేదు. ఆమె మనసు కల్లోలం... వుంది. అన్వేషి అడిగాడు కంగారుగా-

''అదేం, వచ్చేశావు?''

''వచ్చేశాను''

''అదే ఎందుకు?''

''నాకక్కడ బాగాలేదు. అంతా పోకిరీవా...''

''ఇక్కడ మహా బాగుంటుం...?'' చిరాగ్గా ముఖం చిట్లించుకున్నాడు ...న్వేషి. ఇదంతా వింటున్న మెకానిక్ చేస్తున్న ప... ఆపి-


''ఏం సాబ్, అమ్మగారా?''

''ఆ, అవునవును!'' ఇబ్బందిగా ...ప్పాడు అన్వేషి.

''నమస్తే అమ్మా. గదేంది గట్ల నిల్సుకున్నావ్? దా, గీడ కూసో, గిదో, గీ యిస్టూల్ పైన'' ఓ స్టూల్ తీసుకొచ్చి శుభ్రంగా తుడిచి స్వప్నకి వేశాడు. స్వప్న సందేహంగా భర్తవైపు చూసింది. అతడు ఓసారి భుజాలెగరేసి, తప్పనట్లు అంగీకా-

రంగా తలవూపాడు. ఆమె బెరుగ్గా ముడుచుకుని కూచుంది.

చుట్టుపక్కల అంతా ఒంటినిండా గ్రీజూ, ఆయిలూ, మసీ అంటుకుని నల్లగా మారిన దుస్తుల్తో, ఒంటినిండా ఆయిల్ మరకలతో పరమ అశుభ్రంగా వున్నారందరూ. ఎవరి పనుల్లో వాళ్ళు, ఒకరిని ఒకరు మోటు మాటల్లో వేళాకోళం చేసుకుంటున్నారు. స్వప్న, అన్వేషిల ఉనికినే గమనించినట్లు లేరు. ఏకాగ్రతతో వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటున్నారు. వాళ్ళని గమనించిన స్వప్నకి ఎందుకో హాయిగా అన్పించింది. శ్రామిక జీవన సౌందర్యపు సౌరభం ఆమె ఆలోచనల్లోకి వ్యాపించి హృదయం ఆహ్లాదపూరితమయింది. ఇంతలో



## రాణీ ముఖర్జీ అదృశ్యం

అదేంటీ అనుకుంటున్నారా? ఇటీవల 'చోరీ చోరీ' చిత్రం షూటింగ్‌లో అనుకోకుండా రాణీ ముఖర్జీ తన వ్యాన్ వేసుకుని ఎక్కడికో వెళ్లిపోయిందిట, ఎవరికీ చెప్పకుండా. వాళ్లు మండిన ప్రొడ్యూసర్ ఆమెని తీసేసి మరో హీరోయిన్‌ని పెట్టాలని చూస్తున్నాడు. ప్రీతీ జింటా ఆ క్యారెక్టర్ ఎలాగైనా కొట్టెయ్యాలని రెడీగా కాచుక్కూర్చుందిట. సోనాలీ బెంద్రే కూడా ట్రై చేస్తోందిట. మరి అదృష్టం ఎవర్ని వరించనుందో? -రాధ

అక్కడి వాళ్ళకి 'టీ' సప్లయ్ చేసే కుర్రాడు వచ్చాడు చేతిలో కెటిల్‌తో.

''అరె వారీ, ఒక్కప్పు మంచిగ కడిగి అక్కకి 'చా' తీస్కరారా'' మెకానిక్ కేకేశాడు.

కుర్రవాడు కప్పు శుభ్రం చేసి భక్తిగా 'టీ' తీసుకొచ్చి స్వప్నకి యిచ్చాడు. కప్పు అందుకుంటూ అనుకుంది స్వప్న-

'మురికితనం, కరుకుతనం శరీరానికీ, వేషానికీ, భాషకే గానీ మనసుకు లేని వీళ్ళు రఫ్‌రాఫా? సంస్కారం లేని వాళ్ళా? వీళ్ళ మధ్య కూర్చున్న తనకీ, ఇందాక ఆ చదువుకున్న 'విశాల హృదయుల' మధ్య నించున్న తనకీ ఎంత తేడా!

అక్కడ ఎంత అభద్రతా భావం! ఇక్కడ ఎంత నిశ్చింత!

భర్తవైపు చూసింది 'మీ థీరీలన్నీ ఏమయ్యాయన్నట్లు'.

అతడు కూడా ధైర్యంగా ఉన్నట్లు కనిపించాడు.